## కేసీఆర్ ప్రభుత్వం దేశానికి చాలా అవసరం



మాట్లాడుతున్న నాందేడ్ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత బీఆర్ఎస్ రాష్ట్ర ఇన్‌చార్జి శంకరన్న దొంద్గే

ఎదులాపురం, నవంబర్ 14 : సీఎం కేసీఆర్ లాంటి నాయకుడు దేశానికి ఎంతో అవసరం ఉందని నాందేడ్ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత బీఆర్ఎస్ రాష్ట్ర ఇన్‌చార్జి శంకరన్న దొంద్గే స్పష్టం చేశారు. మంగళవారం ఆదిలాబాద్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మరాఠవాడ కోఆర్డినేటర్ దత్తపవార్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం మహారాష్ట్రలో కాంగ్రెస్, బీజేపీ, శివసేన పార్టీల పాలనతో ప్రజలు విసుగు చెందారన్నారు. మహారాష్ట్రలో అన్ని వనరులు ఉన్నప్పటికీ ఎలాంటి అభివృద్ధి చెందలేదన్నారు. సీఎం కేసీఆర్ పదేళ్ల కాలంలో తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారన్నారు. మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎన్నికలో సైతం కారు గుర్తు పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశాన్ని 75 సంవత్సారాలు పాలన చేసిన కాంగ్రెస్ పార్టీకి రైతులు ఇప్పుడే గుర్తు వచ్చారా అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఎన్నికలో కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మవద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం మున్సిపల్, నాయకులు మాజీ ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు యూనిస్ అక్బానీ, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీశ్, మైనార్టీ సేల్ అధ్యక్షుడు సలీంపాషా, ఐసీడీఎస్ మాజీ ఆర్గనైజర్ కస్తాల ప్రేమల, నాయకులు సుకన్య, కొండ గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమానికి పెద్దపీట

- ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న
- బేల మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం



జైనథ్ : బేల మండలం సోన్‌కాస్‌లో భజన చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న

జైనథ్(బేల), నవంబర్ 14 : గిరిజన సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. మంగళవారం బేల మండలంలోని ఖడ్కి, సోన్‌ఖాస్, సదల్‌పూర్, వరూర్, హస్నాపూర్, పోహార్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదివాసీ గిరిజనులు గుస్సాడీ నృత్యాలతో జోగు రామన్నకు ఘన స్వాగతం పలుకుతూ వీర తిలకం దిద్దుతూ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ కోసం అసువులు బాసిన ఆదివాసీ గిరిజన ఆరాధ్య దైవం కుమ్రం భీం మ్యూజియంను రూ.25 వేల కోట్లతో నిర్మించామన్నారు. గిరిజన పండుగలను అధికారికంగా జరుపుతున్నామన్నారు. వారి పండుగలకు ప్రోత్సహిస్తామన్నారు. ఎన్నో ఏండ్ల నుంచి సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చామన్నారు. బేల మండలంలోని అతిపూరాతనమైన బైరందేవ్ శివాలయ నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేశామన్నారు. గిరిజన గ్రామాలకు రోడ్డు రవాణా సౌకర్యాన్ని మెరుగుపర్చమని తెలిపారు. దీంతో పాటు రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలతో పాటు 24 గంటల ఉచిత కరెంట్‌ను అందిస్తున్నామన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించి పండించిన పంటకు గిట్టుబాటు ధరను కల్పించి ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా కొనుగోలు చేస్తున్నామన్నారు.

### కాంగ్రెస్, బీజేపీ లు మోసం చేశాయి

దేశాన్ని 70 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను మోసం చేశాయన్నారు. జన్‌ధన్ పేరిట మహిళల అకౌంట్లో రూ.15 లక్షలు వేస్తామన్న మోదీ మహిళలకు రూపాయి వేయకుండా మోసం చేశారన్నారు. ఏడాదికి రూ.2 కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. 3 గంటల కరెంట్ రైతులకు సరిపోతుందని కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడి వ్యాఖ్యలకు కాంగ్రెస్‌కు ఓటు వేయవద్దని అన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన పథకాలు అమలవుతాయన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మనోహర్, ఎంపీపీ వనితాగంభీర్ ఠాక్రే, జడ్పీటీసీ సతీశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ జక్కుల మధుకర్, నాయకులు దేవన్న, సుదర్శన్, సునీత, మస్కే తేజ్‌రావ్, కోఆప్షన్ సభ్యుడు తన్వీర్ ఖాన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మరింత అభివృద్ధికి సహకరించండి

ఎదులాపురం, నవంబర్ 14 : ఎన్నికలో కారు గుర్తుకు ఓటు వేసి మరింత అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ ప్రజలను కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 46వ వార్డులోని గాంధీచౌక్, జామమజీద్ పరిధిలో ఇన్‌చార్జి యూనిస్ అక్బానీతో కలిసి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టోను దుకాణాల్లో పని చేస్తున్న వారికి వివరించారు. ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వారి వెంట నాయకులు మోబిన్, సోహెబ్ తదితరులు ఉన్నారు.

## బొట్టుపెడుతూ ప్రచారం

జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్‌లో బీఆర్ఎస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు స్వరూపారాణి ఇంటింటికీ తిరుగుతూ మహిళలకు బొట్టుపెట్టి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేశారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట పట్టణ ప్రధాన కార్యదర్శి బొడగం మమత, పట్టణ కార్యదర్శి కరుణ, కార్యకర్తలు సంగీత, సురేఖ, గంగామణి, శోభ, తదితరులు ఉన్నారు.

## జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి



జైనథ్: కోరటలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ గోవర్ధన్

జైనథ్, నవంబర్ 14 :ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ మార్సెట్టి గోవర్ధన్ కోరారు. మంగళవారం మండలంలోని కోరాట గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కేశవ్, మహేశ్, ఎంపీటీసీలు భోజన్న, ప్రశాంత్ రెడ్డి, రమేశ్, ఉమేశ్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

## హెల్త్ చెకప్ శిబిరం

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 14: ఆర్టీసీ కార్మికులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని రీజినల్ మేనేజర్ సోలేమాన్ పేర్కొన్నారు. అంతర్జాతీయ డయాబెటిస్ డేను పురస్కరించుకొని ఆదిలాబాద్‌లోని ఆర్టీసీ డిపో కార్యాలయంలో హెల్త్ చెకప్ శిబిరం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రీజినల్ మేనేజర్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరం ప్రారంభించారు. ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ కల్పన, సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

ఎదులాపురం, నవంబర్ 14 : ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని, ఉన్నత ఆశయాలతో ఎదగాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులు, అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. స్వీప్ కార్యక్రమాలపై ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం సంతకాల సేకరణ, సెల్ఫీ పాయింట్ స్వీప్ కార్యక్రమాల్లో కలెక్టర్, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతోతో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, మైనార్టీ సంక్షేమ అధికారి రాథోడ్ రమేశ్, డీఈవో ప్రణీత, సీడబ్ల్యూసీ చైర్మన్ వెంకటస్వామి, డీసీపీవో రాజేంద్రప్రసాద్, తదితర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా చెక్‌పోస్టుల నిర్వహణ

జైనథ్, నవంబర్ 14 : ఆదిలాబాద్ జిల్లాలో ప్రస్తుతం ఏడు అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు మూడు అంతర జిల్లా చెక్‌పోస్టులను 24 గంటలు అప్రమత్తతతో బీఎస్ఎఫ్ బలగాలతో పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఎస్పీ డీ ఉదయ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జైనథ్ మండలంలోని పిప్పర్వాడ చెక్‌పోస్టును ఎస్పీ తనిఖీ చేశారు. జిల్లాలోనికి మహారాష్ట్ర గుండా ఎటువంటి అక్రమ మద్యం, గంజాయి, ఎన్నికలకు ప్రభావితం చేసే వస్తువులను రానివ్వకుండా విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో సరైన పత్రాలు చూపించకుండా రవాణా చేస్తున్నటువంటి రూ.1,35,39,30 0 స్వాధీనం చేసుకున్నామని, అలాగే వివిధ కేసుల్లో ఘర్షణలకు కారణమయ్యేటువంటి వ్యక్తులను 796 కేసుల్లో 1292 మంది వ్యక్తులను బైండోవర్ చేసినట్లు వివరించారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 71 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే రూ.12.08 లక్షల విలువ చేసే 1826.9 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రజలందరూ 50 వేల కంటే ఎక్కువ నగదుతో వెళ్లే ముందు సరైన పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు త్వరలో ఆదిలాబాద్ జిల్లాకు ఎనిమిది కంపెనీల కేంద్ర బలగాలు రానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జైనథ్ సీఐ నరేశ్‌కుమార్, ఎస్ఐ పురుషోత్తం, సిబ్బంది పాల్గొన్నారు.



పిప్పర్వాడ చెక్‌పోస్టు వద్ద సీఐ నరేశ్‌తో మాట్లాడుతున్న ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి

## ఘనంగా సహకార వారోత్సవాలు

ఎదులాపురం, నవంబర్ 14 : జిల్లా కేంద్రంలోని జిల్లా సహకార కార్యాలయంలో మంగళవారం 70వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. జిల్లా సహకార అధికారి మోహన్ ఆధ్వర్యంలో సహకార జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జాయింట్ రిజిస్ట్రార్, జిల్లా సహకార అధికారి బీ మోహన్, ఆడిట్ అధికారి రాథోడ్ బిక్కు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు ఆత్మారామ్, ముజాఫర్‌హుస్సేన్, నరేందర్, అనిత, నవీన్ కళ, అరుణ, కోపరేటివ్ ఎడ్యుకేషనల్ అధికారి కాంబ్లే సవిత, సుజాత, లక్ష్మి, సంతోష్, రజిత పాల్గొన్నారు.

## 19న జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్, నెట్ బాల్ ఎంపిక పోటీలు

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 14 : నేరడిగొండ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన 14, 17 సంవత్సరాల బాలబాలికల జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్, నెట్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్జీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాంతారావ్ తెలిపారు. 2010 జనవరి 1వ తేదీ తర్వాత జన్మించిన వారు 14 సంవత్సరాల విభాగంలో, 2007 జనవరి 1వ తేదీ తర్వాత జన్మించిన వారు 17 సంవత్సరాల విభాగంలో పాల్గొనేందుకు అర్హులని పేర్కొన్నారు. ఎంపిక పోటీలకు ప్రతి పాఠశాల నుంచి ఇద్దరు చొప్పున క్రీడాకారులు హాజరయ్యేలా వ్యాయామ ఉపాధ్యాయులు చూడాలని కోరారు. ఆసక్తి, అర్హత కలిగిన క్రీడాకారులు సంబంధిత వయసు ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 11 గంటలకు పోటీల ఆర్గనైజర్ ఎన్ స్వామి, కవితకు రిపోర్ట్ చేయాలని సూచించారు.

**IN THE COURT OF THE HON'BLE IADDL. SENIOR CIVIL JUDGE, AT: HANUMAKONDA**

I.A.No. 262 OF 2023
IN
O.S. NO. 126 OF 2000
(Under 0.21 R.32C.P.C.)

Between:
Annamaneni Ramkishan Rao
...Petitioner/ Plaintiff
AND
Annamaneni Venkateshwarlu & Others
...Respondents / Defendants

Please take notice that in I.A. No. 262 of 2023 in O.S. No. 126 of 2000 the above Hon'ble Court was pleased to order Court Notices on you, i.e.
3. M. Sambaiah, S/o. Sri M. Ramachandraiah, Aged 33 Years, R/o. SD 190, Bhagath Singh Nagar, Ramakrishnapuram Village, Adilabad District-504 301. ...Respondent/Defendant No. 14

You are directed to appear before the above Hon'ble Court on 8-12-2023 at 10.30 am either in person or through your Counsel to answer the questions posed by the Hon'ble Court.

My client, Sri Annamaneni Ramkishan Rao, S/o.Balaraju, Age: 73 years, Occ: Retd. Private Employee, R/o. House No. 1-7-1560, Hanamkonda, Warangal District had moved the above Hon'ble Court with I.A. No. 262 of 2023 in O.S. No. 126 of 2000 and sought to restore the physical possession and also for final Decree for which the persent case is posted to 8-12-2023.

For any clarifications, you may call or contact:
**GOPALA KRISHNA KALANIDHI, B. JOHN DINAKAR,** Advocates
H.No.3-11-6/A, 1st Floor, Shashank Avenue, Gokhale Nagar, Ramanthapur, Greater Hyderabad-500013.
Mobile:9849014406, Ph.No.040-27406688